జ్యూట్‌బ్యాగులు వినియోగించాలి

హుస్నాబాద్‌లో చెత్తపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్

హుస్నాబాద్‌టౌన్, మార్చి 12: ప్లాస్టిక్ కవర్లతో ఎదురవుతున్న అనర్థాలను దూరం చేసేందుకు ప్రతి ఒక్కరూ జ్యూట్‌బ్యాగులు వినియోగించాలని మున్సిపల్ కమిషనర్ టి.మల్లికార్జున్‌గౌడ్ సూచించారు. పట్టణంలోని 1,3,17వ వార్డుల్లో బుధవారం తడి, పొడి చెత్తతోపాటు ప్లాస్టిక్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వినియోగించడం వల్ల అనారోగ్యసమస్యలు ఎదురవుతున్నాయన్నారు. తడి, పొడి చెత్తను వేరిచేసి మున్సిపల్ వాహనాల సిబ్బందికి అందించాలన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి డి. రవీకుమార్, బేసిల్ ఫౌండేషన్‌కు చెందిన ఉదయ్, మెప్మా ఆర్పీలు సమత, రజిత, లావణ్య, డీఆర్‌సీసీ సూపర్‌వైజర్ నవీన్‌సాయి పాల్గొన్నారు.

ఎస్సీవర్గీకరణ తక్షణమే అమలుచేయాలి

హుస్నాబాద్‌లో రిలేనిరాహారదీక్ష చేపట్టిన ఎమ్మార్పీఎస్ నాయకులు

హుస్నాబాద్‌టౌన్, మార్చి 12: ఎస్సీవర్గీకరణ తక్షణమే అమలు చేయాలని కోరుతూ హుస్నాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలేనిరాహార దీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఈ దీక్షలో పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గాదపాక రవీందర్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసేవరకు గ్రూపు1, గ్రూపు 2, గ్రూపు3తో పాటు అన్ని పరీక్షలు నిలుపుదల చేయాలన్నారు. ప్రభుత్వం వర్గీకరణపై దృష్టిసారించి మాదిగ, ఉపకులాలకు న్యాయం చేయాలని కోరారు. ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎనగందుల లక్ష్మీనారాయణ, ఎమ్మార్పీఎస్ మండలశాఖ అధ్యక్షుడు కొలుగూరి అశోక్, నాయకులు బోయిని రాజశేఖర్ మాదిగ, కొమ్ము వెంకటేశ్, తాడూరి సురేశ్, బెజ్జంకి విశ్వనాథం, బత్తుల రవీందర్, గంగారపు చేతన్ పాల్గొన్నారు.

సిద్దిపేటలో

సిద్దిపేట అర్బన్, మార్చి 12 : ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతనే గ్రూప్స్ ఫలితాలు విడుదల చేయాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు పెర్క పరశురామ్ అన్నారు. కలెక్టరేట్ వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష రెండో రోజుకు చేరింది. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జువ్వన్న ప్రసాద్, బయ్యారం ఇస్తారి, మల్లేశం, నర్సింహులు, శ్రీనివాస్, నరేశ్, స్వామి, బాబు, యాదగిరి, రాజు పాల్గొన్నారు.

జగద్గురు రేణుకాచార్య జయంతి

కొమురవెల్లి రేణుకాచార్య మఠంలో జయంతి నిర్వహిస్తున్న అర్చకులు

చేర్యాల, మార్చి 12 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలోని రేణుకాచార్య మఠంలో బుధవారం ఆదిజగద్గురు రేణుకాచార్య జయంతిని ఆలయ అర్చకులు నిర్వహించారు. రేణుకాచార్య మఠంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్ మాట్లాడుతూ పూర్వ కాలంలో కుల వివక్షను పోగొట్టడం కోసం, భక్తి సామరస్యాన్ని అట్టడుగు వర్గాల వరకు చేరవేసేందుకు రేణుకాచార్యుడు చేసిన సేవలు ఆదర్శనీయమన్నారు.యాదాద్రిభువనగిరి జిల్లా కొలనుపాక క్షేత్రంలో కుల సామరస్యానికి ప్రతీకగా అనేక కులమతాలకు సంబంధించిన మఠాలు స్థాపించారన్నారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యుడు మల్లేశం, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సూపరింటెండెంట్ సురేందర్, అర్చకులు, ఆగమ పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు స్పందన

గజ్వేల్‌లో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న ముత్తూట్ ఫైనాన్స్ ప్రతినిధులు

గజ్వేల్, మార్చి 12: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన 73 మంది నిరుద్యోగులు జాబ్ మేళాలో పాల్గొనగా 16 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ నిఖత్ అంజుమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల టాస్క్ , ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో హైదరాబాద్‌కు చెందిన ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ నిర్వాహకులు పాల్గొని అర్హులైన వారిని ఎంపిక చేశారన్నారు. కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు గంగధార్, శంకర్, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్, ప్లేస్‌మెంట్ అధికారి విజయ భాస్కర్‌రెడ్డి, జబ్బర్ పాల్గొన్నారు.

ఉద్యోగస్తులను ముందస్తు అరెస్ట్ చేయడం సరికాదు

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 12 : ఉద్యోగస్తులను ముందస్తు అరెస్ట్ చేయడం సరికాదని తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మిద్దె కృష్ణమూర్తి అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు పర్చడం లేదన్నారు. వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తే తమను ముందస్తు అరెస్ట్ చేయడం సరికాదన్నారు. బరిగే శంబయ్య, బొందయ్య, మిద్దె కృష్ణమూర్తి, కాసా రమేశ్, వెల్తూర్తి రాములు, నక్క రాజు, చెంది లక్ష్మి పాల్గొన్నారు.

సేలంపులో స్నేహితుడి కుటుంబానికి చేయూత

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న చిన్ననాటి స్నేహితులు

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 12 : కొండపాక మండలంలోని దుద్దెడ మధిర గ్రామం సేలంపుకు చెందిన చిలుముల రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులకు అతడి చిన్ననాటి స్నేహితులు అండగా ఉండాలని నిర్ణయించుకున్నారు. 2004-05 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించడంతో ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులను గ్రామస్తులు అభినందించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

సన్మానం పొందిన మహిళలు

సిద్దిపేట టౌన్,మార్చి 12 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయిరమాదేవి పిలుపునిచ్చారు.సిద్దిపేట వాసవి,వనితక్లబ్‌ల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అంతర్జాతీయ మహిళ,ముందుస్తు హోలీ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ జడ్పీ చైర్‌పర్సన్ రోజా శర్మ, వైద్యురాలు అలేఖ్య,సుహాసిని, అధ్యాపకురాలు రమాదేవితో కలిసి న్యాయమూర్తి హాజరయ్యారు.అనంతరం క్లబ్ సభ్యులు ముఖ్య అతిథులను సత్కరించారు. క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కృష్ణమూర్తి,శివకుమార్,నవీన్‌కుమార్,క్లబ్ అధ్యక్షుడు కుమార్, వనజ,వాణి, మాధవి, మంజుల, సుష్మ, వీరేశం రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి కృషి

పంటలసాగుపై మహిళా రైతులకు అవగాహన కల్పిస్తున్న గ్రీన్ పీస్ సంస్థ నిర్వాహకులు

జగదేవపూర్, మార్చి12: రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు డిజిటల్ గ్రీన్, పీస్ సంస్థల నిర్వాహకులు యశోద, నిమ్మయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పీస్ కార్యాలయంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల బోర్డు ఆఫ్ డైరెక్టర్స్‌కి శిక్షణ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి అవసరమైన డాటా డిజిటలైజేషన్‌తో పాటు వ్యాపారాల అభివృద్ధికి అవసరమైన మార్కెట్ లింకేజీలపై అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల మహిళా రైతులు, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ పాల్గొన్నారు.

ఫలించిన హరీశ్‌రావు కృషి

- సిద్దిపేట నియోజకవర్గంలో 18బీటీ రోడ్లు, రూ.45కోట్ల15లక్షల పనులకు అనుమతులు
- మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

సిద్దన్నపేటలో మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సిద్దిపేట,మార్చి12: సిద్దిపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ హయాంలో మంజూరైన బీటీరోడ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రద్దు చేసిందని, రద్దు అయి ఆగిపోయిన పనులను వెంటనే ప్రారంభించేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో 18 బీటీ రోడ్ల నిర్మాణానికు రూ.45 కోట్లు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆరోడ్ల పనులు రద్దు చేసిందన్నారు. రద్దు చేసిన పనులకు అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే పనులు ప్రారంభించాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. వెంటనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభం చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు..

ఎమ్మెల్యే హరీశ్‌రావు

అనుమతులు లభించిన పనులు

రూ.కోటి 97లక్షలతో నిర్మించే రామంచ – చంద్లాపూర్ పీఆర్ రోడ్డు నుంచి సిరిసిల్లకు అనుసంధానం చేసే రోడ్డు వరకు బీటీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణం, రూ.కోటి 52లక్షలతో పెద్దకోడూర్ నుంచి చిన్నకోడూర్ వరకు రాజీవ్ రహదారిని కలిపే రోడ్డు నిర్మాణం, రూ.2కోట్ల 65లక్షలతో కిష్టాపూర్ ఎస్సీ కాలనీ నుంచి గుండారం వరకు బీటీ రోడ్డు నిర్మాణం,రూ.4కోట్లతో సిద్దిపేట హుస్నాబాద్ రోడ్డు నుంచి మిట్టపల్లి – మందపల్లి రోడ్డు వరకు బీటీరోడ్డు నిర్మాణం, రూ.3కోట్ల 43లక్షలతో బక్రిచెప్యాల నుంచి దర్గా దుద్దెడ వరకు బీటీరోడ్డు నిర్మాణం, రూ.4కోట్లతో గట్లమల్యాల రోడ్డు నుంచి ఆరేపల్లి మీదుగా కొండంరాజపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం,రూ.2కోట్ల 66లక్షలతో రంగాయపల్లి నుంచి తెనుగువానిపల్లి వరకు బీటీ నిర్మా ణం,రూ.కోటి 23లక్షలతో మాచాపూర్ – రంగాయపల్లి పీఆర్‌రోడ్డు నుంచి జంతు హాస్టల్ ద్వారా బీటీరోడ్డు నిర్మా ణం,రూ.2కోట్ల 44లక్షలతో రాజీవ్ రహదారి నుంచి పొన్నాల పీఆర్ రోడ్డు వరకు జంతుహాస్టల్ ద్వారా బీటీ రోడ్డు నిర్మా ణం,రూ. 2కోట్ల25లక్షలతో చిన్నగుండవెల్లి నుంచి రాంపూర్ గ్రామానికి బీటీ నిర్మాణం,రూ.4కోట్లతో సిద్దిపేట రూరల్ మండలం చిన్నగుండవెల్లి నుంచి ఇర్కోడ్‌కు వెళ్లే రోడ్డులో బీటీరోడ్డు నిర్మాణం,రూ.3కోట్లతో సిద్దన్నపేట నుంచి రాంపూర్‌కు రోడ్డు నిర్మాణం,రూ.3కోట్ల 60లక్షలతో సికింద్లాపూర్ నుంచి శివునిపల్లి మీదుగా చెర్లఅంకిరెడ్డిపల్లికి రోడ్డు నిర్మాణం, రూ.2కోట్ల3లక్షలతో కస్తూరిపల్లి నుంచి దర్గపల్లి గ్రామానికి రోడ్డు నిర్మాణం, రూ.2కోట్ల 88లక్షలతో జక్కాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఆర్‌బీ రోడ్డు నుంచి కోడివారి కాలనీ మీదుగా జక్కాపూర్ విఠలాపూర్ పీఆర్ రహదారి వరకు బీటీ రోడ్డు నిర్మాణం,రూ.కోటి67లక్షలతో కాచీర్‌పల్లి నుంచి పిట్టలవాడ గంగాపూర్ వరకు రహదారి నిర్మాణం,రూ.కోటితో నాగరాజుపల్లి నుంచి మాచిరెడ్డిపల్లి వరకు రోడ్డు నిర్మాణం, రూ.75లక్షలతో వెంకటాపూర్ నుంచి అప్పలయచెరువు వరకు రోడ్డు నిర్మాణ పనులు జరగనున్నాయి.

ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

సిద్దన్నపేట నుంచి రాంపూర్ వరకు రూ.3.20కోట్లతో రోడ్డు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ నంగునూరు మండలం సిద్దన్నపేటలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. రోడ్డు నిర్మాణానికి అనుమతులు సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, మల్లేశం, మల్లారెడ్డి, జనార్దన్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సాయి, సందీప్, ఎల్లయ్య, ఆదినారాయణ, మధురెడ్డి, దీపురెడ్డి, అజయ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి,నాగరాజురెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన కలెక్టర్, సీపీ

పెట్రోల్ బంక్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ మనుచౌదరి, సీపీ అనురాధ

సిద్దిపేట అర్బన్, మార్చి 12 : సిద్దిపేట పట్టణ శివారులోని పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ఎదురుగా తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను బుధవారం కలెక్టర్ మనుచౌదరి, పోలీస్ కమిషనర్ బి.అనురాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చుట్టు పక్కల గ్రామాల వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ పెట్రోల్ బంక్ ద్వారా వచ్చే ఆదాయం పోలీస్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తంరెడ్డి, సతీశ్, రవీందర్, సీఐలు విద్యాసాగర్, వాసుదేవరావు, ఉపేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లాలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ మనుచౌదరి ప్రజలకు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీవో, ఎంపీడీవో, లేఔట్ యజమానులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2020లో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాట్ యజమానులు ఈ నెల 31వ తేదీలోగా 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకొని పూర్తి ఫీజు చెల్లించాలన్నారు. లేఔట్ యజమానులు తమ దగ్గర ప్లాట్ విక్రయించిన యజమానులకు ఎల్ఆర్ఎస్ తప్పకుండా చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డీపీవో దేవకీదేవి, డీటీసీపీవో వందనం పాల్గొన్నారు.

బిల్లు చెల్లించాలి

చిన్నకోడూరు, మార్చి 12: బీసీ కులగణన సర్వే దరఖాస్తులను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో డాటా ఎంట్రీ చేసిన ఆపరేటర్లకు వెంటనే బిల్లు చెల్లించాలని ఆపరేటర్లు మన్నె ఆనంద్, వినోద్, శ్రీనివాస్, సతీశ్ డిమాండ్ చేశారు. బుధవారం చిన్నకోడూరు మండల రెవెన్యూ అధికారికి డాటా ఎంట్రీ ఆపరేటర్లు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో చందు, విగ్నేశ్, సాగర్ పాల్గొన్నారు.

కథలతో పఠన వికాసం

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

చిన్నకోడూరు, మార్చి 12: కథలు రాయడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత వికాసం చెందుతుందని సుగుణ సాహితి సమితి సిద్దిపేట కన్వీనర్ బైతి దుర్గయ్య అన్నారు. బుధవారం అనంతసాగర్ ఉన్నత పాఠశాలలో ఉగాది కథల పోటీకి కథలు రాసిన 22 మంది విద్యార్థులకు సుగుణ సాహితి సమితి ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. బాల కథకులను ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయుడు కోణం పరశురాములును అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామస్వామి, ఉపాధ్యాయులు శ్రీదేవి, సమ్మయ్య, కవిత, దుర్గయ్య పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల అరెస్టు

మిరుదొడ్డి: భూంపల్లి పోలీస్‌స్టేషన్‌లో అరెస్ట్ అయిన మాజీ సర్పంచ్‌లు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), మార్చి 12 : పెండింగ్ బిల్లులు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మోతె మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా భూంపల్లి పోలీసులు మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రను వదిలిపెట్టి పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్‌లు ఉన్నారు.

చేర్యాలలో..

చేర్యాల, మార్చి 12 : పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి వెళ్లేందుకు యత్నించిన మాజీ సర్పంచ్‌లను పోలీసులతో సర్కారు అరెస్టు చేయించడం అక్రమమని సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పెడుతల ఎల్లారెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి హైదరాబాద్‌కు తరలివెళ్తున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్టు చేయడాన్ని మాజీ సర్పంచ్‌లు తీవ్రంగా ఖండించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో మాజీ సర్పంచ్‌లు పెడుతల ఎల్లారెడ్డితో పాటు కొండపాక భిక్షపతి, సొంటిరెక్కల భిక్షపతి, చీపురు రేఖ, కొమ్ముల స్వప్న, కత్తుల కృష్ణవేణి ఉన్నారు.

కొమురవెల్లిలో..

కొమురవెల్లి, మార్చి 12 : పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న మాజీ సర్పంచ్‌లు పచ్చిమడ్ల స్వామిగౌడ్, బీమనపల్లి కరుణాకర్‌ను బుధవారం ఉదయం కొమురవెల్లి పోలీసులు అదుపులోకి తీసుకొని పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 12 : కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లోని మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. గ్రామాభివృద్ధి కోసం ఖర్చుపెట్టిన బిల్లులు విడుదల చేయాలని మాజీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇచ్చిన విషయం తెలిసిందే. మాజీ సర్పంచ్‌లను బుధవారం నిద్ర లేవకముందే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

నంగునూరులో..

నంగునూరు, మార్చి 12 : పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్‌లను రాజగోపాల్‌పేట పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అక్కెనపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశం, పాలమాకుల మాజీ సర్పంచ్ పంగ కుమార్, జేపీ తండా సర్పంచ్ భూక్యా భిక్షపతి ఉన్నారు.

మద్దూరు మండలంలో..

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి12: పెండింగ్ బిల్లుల కోసం చలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన నేపథ్యంలో మద్దూరు మండలంలోని మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందోస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు వంగ భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సుందరగిరి స్రవంతిపరశురాములు గౌడ్, బొల్లు కృష్ణవేణీచంద్రమౌళి ఉన్నారు.

జాతీయ రహదారి పనులపై కలెక్టర్‌కు వినతి

కలెక్టర్ మనుచౌదరిని కలిసిన మాజీ వైస్ చైర్మన్ తదితరులు

చేర్యాల, మార్చి 12 : పట్టణ పరిధిలో కొన్ని మాసాలుగా కొనసాగుతున్న జాతీయ రహదారి పనులు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పనులు పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి కలెక్టర్ మనుచౌదరికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో అసంపూర్తిగా మిగిలిన రోడ్డు పనులతో పాటు బాలాజీ సినిమా థియేటర్ నుంచి వీరభద్ర థియేటర్ వరకు డ్రైనేజీ పనులు అసంపూర్తిగా ఉండడంతో రోడ్డు పైకి మురుగు చేరి వ్యాపారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి పనులు సకాలంలో పూర్తిచేయించాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.

మహిళా సాధికారతకు చదువు ముఖ్యం

మహిళా అధికారులు, సిబ్బందిని సన్మానిస్తున్న సీపీ అనురాధ

సిద్దిపేట అర్బన్, మార్చి 12 : మహిళా సాధికారతకు చదువు చాలా ముఖ్యమని, విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాలని సిద్దిపేట సీపీ బి.అనురాధ సూచించారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట పట్టణ శివారులోని పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వేడుకల్లో ఆమె పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. రోజూ మహిళా దినోత్సవం జరుపుకొనే రోజు రావాలన్నారు. అమ్మాయిల చదువు ఇంటి వెలుగు అని, మహిళల సమానత్వం ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని, సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో మహిళలు, పిల్లల సంరక్షణ కోసం ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ గురించి షీటీమ్, పోలీస్ కళాబృందం, భరోసా సెంటర్, స్నేహితా మహిళా సపోర్ట్ సెంటర్, మహిళా పోలీస్ స్టేషన్ ద్వారా సేవలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళా సిబ్బందిని అభినందించి శాలువా, జ్ఞాపికలతో సీపీ సన్మానించారు. ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తంరెడ్డి, సీఐ విద్యాసాగర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

చేర్యాల: వీరన్నపేట ఎంపీపీఎస్‌లో స్వపరిపాలన దినోత్సవం

చేర్యాల, మార్చి 12 : మండలంలోని వీరన్నపేట ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం జరుపుకొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఉత్తమ ప్రతిభ చూపించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. హెచ్ఎం జంగిటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పి.యాదగిరి, కె.ప్రభాకర్ రెడ్డి, పి.చంద్రమౌళి, ఎ.జీవిత పాల్గొన్నారు.

ఇటిక్యాల ప్రభుత్వ పాఠశాలలో

జగదేవపూర్, మార్చి 12:మండలంలోని ఇటిక్యాల ప్రభుత్వ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకొ